



జానకి మంచం పట్టిందనే వార్త దావానలంలాగా బంధువు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు విస్తరించింది. ఒక్కొక్కరే వచ్చి జానకిని పరామర్శించి సానుభూతి వ్యక్తంచేసి పోతున్నారు, వెళ్తున్నారు.
జానకికి ఈవేం వినిపించడంలేదు. మనసు కెక్కడం లేదు. అసలు ఆమె మనస్సిక్కడ లేదు. ఆమె బాధ, వ్యథ అంతా:

జానకి పెళ్ళి రాజారాంతో ఏ ఆర్భాటాలు, ఆటోపాలు లేకుండా సీతారాముల సన్నిధిలో నిరాడంబరంగా జరిగింది. ఉభయుల తల్లిదండ్రుల అనుమతి ఆశీర్వాదంతోనే గుళ్ళో బంధుమిత్రుల సమక్షంలోనే జరిగింది.

శోభనం రోజు గదంతా పూలతో అలంకరించలేదు. కనీసం పాన్పునైనా పూలతో ముంచెత్తలేదు. అత్తరుల సువాసనలు అగరొత్తుల గుబాళింపులా గదిలో లేవు. ఉన్నవన్నీ ఒకసవారు మంచం, దానిమీదొక పాత పరుపు, ఒక చెంబు మంచినీళ్ళు, రెండు గ్లాసులు, భిన్నత్వంలో ఏకత్వం సాధించాలని పరితపించే రెండు హృదయాలు.

"జానకీ అలానుంచున్నావేం? నేనింకా నీకు పరాయివాణ్ణా?" అన్నాడు జానకి భర్త రాజారాం, హృదయాన్ని ఆమె ముందు తివాచిలా పరిచి.

జానకికి రాజారాం కొత్తవ్యక్తేం కాదు. అతనామెను ఇష్టపడి పట్టుబట్టి పెళ్ళి చేసుకున్నాడు. హృదయాల్ని వినాడో ఇచ్చి పుచ్చుకొని ఈ శుభ ఘడియకోసం నిరీక్షించారు ఇన్నాళ్ళూ. జానకి తలెత్తి అర్థనిమీలిత నేత్రాలతో రాజారాంను ఒకసారి పరికించింది, పరిశీలించింది.

"నా తపస్సు ఫలించింది. నేను జీవితంలో సాధించిన మొదటి విజయం, జానకీ! నువ్వు నా సర్వసం" అంటూ మంచం మీద నుంచి లేచి నిలబడివున్న జానకిని పరవశంతో పొదివి పట్టుకున్నాడు రాజారాం.

జానకిని మెల్లగా తీసుకొచ్చి మంచం మీద కూచో పెట్టాడు. ఆమె రాజారాం మొహంలోకి క్రీగంటు చూస్తూ అలాఉండి పోయింది.

'నేను మానసికంగా శారీరకంగా మీకు చేరువ య్యాను. జీవితాంతం ఇద్దరం ఒకటై, పాలు తేనే కలిసినట్టు కలసి బ్రతుకుదాం" అని ఆమె మాపుల్ని చదివాడు రాజారాం, 'జానకీ! మనం పేద కుటుంబాలకు ప్రతినిధులం. నీకు నేను నాకు నువ్వు తప్ప ఇతరత్రా మనకు ఏ ఆధారంగానీ, ఆర్థిక సహకారం గానీ లేదు."

తల వంచేంచి జానకి రాజారాం మాటలు ఆసక్తిగా ఆలకిస్తూవుంది. 'మనసంసారం ఒక సంస్థ అనుకుందాం, దానికి మనిద్దరం సమభాగస్తులం. మన పెట్టుబడి మన పట్టుదల శ్రమశక్తి. మన సంస్థ దినదిన ప్రవర్ధమానమై మనకు కలగబోయే పిల్లలకు వాళ్ళ భవిష్యత్తుకు భద్రతచేకూర్చి వాళ్ళు నిశ్చింతగా బతకడానికి అన్నివిధాల తోడ్పడుతుంది. మనం అనుభవించిన ఇబ్బందులు ఇరుకు జీవితాలు వాళ్ళు ఏ పరిస్థితుల్లోను చవిచూడరు.. ఈ పథకానికి ఈ రోజే నాంది పలుకుదాం. మనం కొన్ని లక్ష్యాల కోసం జీవిద్దాం" అన్నాడు రాజారాం భావ గర్భితంగా.

శోభనం రోజు గదంతా పూలతో అలంకరించలేదు. కనీసం పాన్పునైనా పూలతో ముంచెత్తలేదు. అత్తరుల సువాసనలు అగరొత్తుల గుబాళింపులా గదిలో లేవు. ఉన్న వంతా ఒక్కసవారు మంచం, దానిమీదొక పాతపరుపు.

జానకి ఆనందంగా అప్రయత్నంగా అతని చేయిపుచ్చుకుంది. హృదయం పులకించింది. మనసు మయూరి నృత్యం చేసింది. ఒక్క క్షణం ఒకరి నొకరు తృప్తిగా చూసుకున్నారు. కళ్లతో కబుర్లు చెప్పుకున్నారు. అనిర్వచనీయమైన ఆనందం, అనుభూతి ఇద్దర్నీ ఉక్కిరి బిక్కిరి చేసింది.

"రాజా ఈ రోజు మనం ఒక ఒప్పందాని కొద్దాం!" అంది సిగ్గుపడుతూ ముసిముసిగా నవ్వుతూ తలొంచుకొని.

"ఏమిటి!" అన్నట్టు ఆమెకేసి చూపుల్ని సారించాడు రాజారాం.

"మన దాంపత్యం ఇతరులకు ఆదర్శప్రాయం మార్గదర్శకత్వం కావాలి. ఇద్దరికి అనుకూలమైన ఆమో దయోగ్యమైన విషయాల్లోనే మనం తలదూర్చాలి. ఒకరి ఆలోచనల్ని అభిప్రాయాల్ని మరొకరు మన్నించి గౌరవించాలి. మన యిద్దరి మధ్య సమస్యలేమైనా తలెత్తితే చర్చించుకొని సామరస్యంగా పరిష్కరించు కోవాలే గానీ వివాదాలకు విపరీతాలకు దారితీసే పరిస్థితుల్ని ప్రోత్సహించకూడదు." అంది అనురాగంతో ఆర్ద్రమైన స్వరంతో.

"మనసా వాచా మన మిద్దరం ఒకటే జానకీ!" అన్నాడు రాజారాం ఆవేశంగా పరవశంగా.

"రాజా!" అంటూ జానకి మైకంతో భర్త మీద వాలిపోయింది. రాజారాం హృదయం ఆప్యాయత అనురాగంతో ఉప్పొంగిపోయి జానకిని హృదయానికి గట్టిగా హత్తుకున్నాడు.

"అమ్మా! ఏమిటే నీ ఆలోచనలు నువ్వు. కాస్త భోంచేసి తిరగకూడదా? మువ్విలా తిండితిప్పలు లేకుండా మంచమెక్కితే నా మనసు గిల గిలలాడి పోతూవుంది." అంటూ జానకి కూతురు కవిత కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

జానకి తన గతస్మృతుర్ని కట్టిపెట్టి కూతురు మాటలతో ఈ లోకంలోకొచ్చి కూతురువైపు జాలిగా లాలనగా చూసింది. పిచ్చిపిల్ల నేనుపోతే ఎలా బతుకుతుందోనేమో!" అని మనసున మననం చేసుకుంటూ బాధగా బరువు నిట్టూర్చింది.

"నాకేమైందే పిచ్చిపిల్లా కాకపోతే కాస్త నీరసంగా వుంది. అంతే నేస్వేం బాధ పడకు." అంది జానకి కూతురికి ధైర్యం చెప్తూ, ధైర్యం నటిస్తూ.

"కాసిన్ని ఈ హోర్లిక్స్ అయినా తీసుకోమ్మా!" అంది కవిత తల్లిని ప్రాధేయపడుతూ, పట్టుపడుతూ.

"నానోటికి ఏం సహించడం లేదు. ఎలాగో వుంది".

"అల్లా అంటే నేను వస్తే ఊరుకోను. మీరులేకపోతే నా గతేం కాను? మా అల్లుడూ నోట్లో వేలు పెట్టి కొరకలేడు. అన్నయ్య చూస్తే అలా వున్నాడు" అంటూ వలవల యేడ్చింది కవిత.

జానకి హృదయం తరుక్కుని పోయింది. మనసు తల్లడిల్లింది.

"బాడు నాన్న అమ్మ హోర్లిక్సుకూడా తాగనంటూంది" అంది కవిత. అప్పుడే లోపలకు అడుగుపెట్టిన తండ్రిని చూసి కళ్ళొత్తుకుంటూ కలవ రపడుతూ.

"జానకి ఏమిటది? అమ్మాయి చూడు ఎంతబాధ పడుతు వుందో" తండ్రి, కూతురు కలసి బలవంతంగా హోర్లిక్సు తాగించారు.

"ఏ ప్రవర్తన నాకేం నచ్చడంలేదు. ప్రతి చిన్న విషయానికింత బాధపడితే ఎట్లాగ? డాక్టర్ కూడా నీకే జబ్బు లేదు. మానసిక ఆందోళన తప్పితే అన్నాడు'


"అవును నాన్న అంతే!" అంది కవిత.

"నువ్వు నా మాటల్ని యింత నిర్లక్ష్యం చేస్తావనుకోలేదు" అన్నాడు రాజారాం భార్యను దెప్పిపొడుస్తూ ఉద్రేకంగా.

"మీరంతమాట అనకండి! మీమాట నేనెప్పుడు కాదనలేదు. నాకూ తెలుసు నేను అనవసరంగా ఆవేదన ఆందోళన పడుతున్నానని కాని నా మనసు నా ఆధీనంలో లేదు. అదుపుతప్పింది." అంటూ ఏడ్చినంత పని చేసింది జానకి.

భయంగా అన్నాడు రాజారాం. వాళ్ళది ఎంతో అన్యోన్యమైన దాంపత్యం. వాళ్ళు కొన్ని ఆశయాలు ఆదర్శాల కోసం బతుకుతున్నారు. వాళ్ళ మధ్య ఎప్పుడూ ఎలాంటి విభేదాలు తలెత్తలేదు. రాజారాం జీవితం మున్సిపాలిటీలో గుమస్తాగిరితో ప్రారంభమైంది. పెళ్ళయి జానకితో కాపురం పెట్టేనాటికి పండుకునేందుకు సరిపడే పాత్రతో పడుకునేందుకు మంచం పరుపు కూడాలేవు. కానీ ఈ నాడు కారు, రెండు పెద్ద భవంతులు, ఇంటినిండా ఫర్నిచరు డెకొరేటివ్ కాట్స్, ఫోంబెడ్స్ ఇంటికి కావల్సిన అన్ని హంగులు, ఆధునిక సౌకర్యాలు కొన్ని వ్యాపారాలు, బ్యాంకులో పుష్కలంగా డబ్బులు ఉన్నాయి. కొడుకు కూతురు ఏ ఉద్యోగం చేయకుండానే హాయిగా బతకగల ఆస్తివుంది.

ఈ ఆస్తి ఏదో అదృష్టం కలిసొచ్చి లాటరీలో వచ్చింది కాదు, రేసెస్‌లో గెలుచుకుంది కాదు. ఎవరిదో ఎక్కడిదో బంధువుంది విండ్‌ఫాల్‌గా సంక్రమించిన ఆస్తి అంతకంటే కాదు. ఈ ఆర్జన వెనుక జానకీ, రాజారాంల శ్రమశక్తి మేధస్సు అన్నిటికీ మించిన కార్యదీక్ష దాగి ఉన్నాయి.



"అమ్మా కవిత మీ అమ్మకు యిష్టమైన వంటకాలు చెయ్యి మనతోపాటే భోంచేస్తుంది" అన్నాడు రాజారాం, కూతుర్ని పురమాయిస్తూ. జానకి నోరు మెదపలేకపోయింది.

కవిత క్షణం కూడా నిలబడకుండా వెంటనే వెళ్ళింది.

"జానకీ నువ్వేనా యిల్లా అయిపోయింది. నీ అండతో నేను ఎన్నిపొల్లు వేసి నెగ్గుకు రాగలిగాను. నువ్వులేకుండా నేను ఎలా బతుకుతాననుకున్నావ్? నువ్వు లేకుండా ఒక్క క్షణం ఉండగలనా?" జానకి చేయిని తన చేతిలోకి తీసుకొని కళ్ళజోడు తీసి కళ్ళు తుడుచుకొని బాధగా

రాజారాంకు లెక్కల్లో పట్టభద్రులో బి.ఏ పట్టా ఉంది. జానకి ఇంటర్ వరకు చదువుకొంది. పైగా ఆమె అల్లికలు, కుట్టుపనుల్లో అందెవేసిన చేయి. రాజారాం ఉద్యోగం చేసుకుంటూ ఉదయం సాయంత్రం లెక్కలు ట్యూషన్లు

చెప్పేవాడు. ఒకటి రెండు ట్యూషన్లతో మొదలై ఆఖరుకు ఉద్యోగంకూడా మానేసి ట్యుటోరియల్ కాలేజి ప్రారంభించి క్షణం తీరిక లేకుండా పని చేయవలసి వచ్చింది. అందులోనే ఒక విభాగాన్ని తెరిచి ఆడ్లికలు కట్టు పనుల శిక్షణ యివ్వసాగారు. భార్యాభర్తలకు ఊపిరి సలపని పని పనికి రెండింతలు ఆదాయం రాసాగింది. ఆస్తి అంతస్తు పెరిగాయి. పిల్లల విషయంలో కూడా ఒక్కరు లేక ఇద్దరు అనే ఈ నాటి నినాదానికి ఆనాడే ఊపిరి పోశారు.

'నాన్నా భోజనాలు వడ్డించాను రండి'' అంది కవిత చేతులు తుడుచుకుంటూ చిరుహాసం చిలికిస్తూ.

''జానకీ లే భోం చేద్దాం!'' అన్నాడు రాజారాం.

''నాకు వద్దండీ ఆకలిగా లేదు'' అంది జానకి విసుగ్గా.

''మా గురించైనా భోంచేయక తప్పదు'' అంటూ తండ్రీ కూతురు బలవంతంచేసి డైనింగ్ టేబులు ముందు కూచోపెట్టారు.

''అల్లుడేడమ్మా?'' అడిగాడు రాజారాం కూతుర్ని.

''ఆయన రావడానికి లేటవుతుంది. మీరు భోంచేయండి నాన్నా!'' అంది కవిత.

చాలా రోజుల తర్వాత జానకి రాజారాం కలిసి భోంచేసి వెళ్ళి డ్రాయింగ్ రూమ్లో టి.వి ముందు కుచున్నారు. ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ తాంబూలాలు వేసుకుంటు న్నారు. జానకికి మాత్రం యింకా నీరసంగా విస్రాణంగానే వుంది.

కాలింగ్ బెల్ గణ గణ మోగింది.

గబగబా వెళ్ళి రాజారాం తలుపు తీశాడు.

''దయచేసి ఒక్క నిమిషం యిలా రండీ!'' అని ఆగంతకుడు ప్రక్కకు తీసుకొనిపోయి:

''మీ అబ్బాయి కాంతారావుకు చాలా సీరియస్గా వుంది. వివేకానంద నర్సింగ్హోమ్లో ఉన్నాడు'' అని చెప్పి వెళ్ళిపోయాడు ఆగంతకుడు.

మిన్ను విరిగిమీద పడ్డట్టు కాళ్ళకింద భూమి బద్దలైనట్టు హృదయం పగిలినట్టు ఫీలయ్యాడు రాజారాం. శక్తినంతా కూడగట్టుకొని అతికష్టంమీద నిలువ రించుకున్నాడు.

''ఏమండీ! ఏమైంది అట్లాగయిపోతున్నారు!'' అడిగింది జానకి ఆత్రుతగా ఆరాటంగా.

జానకికి చెప్పడమా? మానడమా? అనే ప్రశ్న తలెత్తింది.

అబ్బాయికి సీరియస్గా ఉందన్నాడు కాబట్టి చెప్పడమే ఉత్తమంగా రాజారాంకు తోచింది.

''జానకి... అబ్బాయి కాంతానికి బాగాలేక ఆస్పత్రిలో ఉన్నాడట'' అన్నాడు.

''ఏం బాగోలేదటనాన్న?'' అందుకుంది ఆత్రంగా కవిత.

జానకి మాట పలుకులేకుండా దిమ్మెర పోయింది.

''ఏమోనమ్మ కారు డ్రైవర్ని పిలువెళ్దాం.'' అన్నాడు రాజారాం తగ్గు స్వరంతో. జానకి నువ్వేం కంగారు పడవక్కర్లేదు. పదా వెళ్దాం'' అంటూ మెల్లిగా నడిపించి కారెక్కించాడు.

జానకి కన్నీరు మున్నీరుగా కారుస్తూనే వుంది.




పండితులు

ఆలస్యంగా ఇంటికొచ్చిన వాగ్దేవి భర్తతో ''అనివార్య కారణాలవల్ల త్వరగా ఇంటికి రాలేకపోయినందుకు చింతిస్తున్నా. మీ అసౌకర్యానికి నన్ను క్షమించగలరు'' చెప్పింది.

''అదేంటి ఆవిడలా చెప్తుంది?'' అడిగాడు పక్కింటాయన భార్యను.

''మీకింతవరకూ తెలీదా? ఆవిడ రేడియో అనౌన్సరండీ బాబూ'' వివరించింది భార్య.

ఎల్. లావణ్య
(సికిందరాబాద్)

జానకి రాజారాం కవిత కార్లో కూచున్నారు. ఇంతలో కవిత భర్త రవికూడా చేరుకున్నాడు.

వివేకనాంద నర్సింగ్హోమ్ రాగానే కారుదిగి లోనికి పరుగెత్తారు. కాంతారావు బెడ్ జనరల్ వార్డులో ఉంది.





గుబులు

అర్ధరాత్రి మెలకువొచ్చింది ఎవొన్సర్ వామనరావుకు. సగం నిద్రలోనే తక్కున లేచి కూర్చుని

"ఆకాశవాణి కేంద్రం. ఇప్పుడు సమయం పన్నెండుగంటల పదినిముషాలు. తర్వాతి కార్యక్రమం..." వెంటనే నోరుమూసేసింది అప్పుడే లేచిన భార్య.

ఎల్. లావణ్య
(సికిందరాబాద్)

అతను స్పృహలో లేడు. కాంతారావు భార్య రజనీ, ఆమె తల్లిదండ్రులు అతన్ని చుట్టుముట్టే ఉన్నారు. కాంతారావు తల్లిదండ్రుల్ని చెల్లెల్ని బావను చూడగానే వాళ్ళు తప్పుకున్నారు. కొడుకుని ఆ స్థితిలో చూడగానే జానకి హృదయం ద్రవించుకొనిపోయింది. శరీరం కంపించింది. కళ్ళనుండి నీరు జలజలరాలాయి.

"బాబూ!" అంటూ బాధగా పిలిచి కాంతారావు మీద వాలిపోయింది. నవమాసాలు మోసి అష్టకష్టాలు పడి పెంచి విద్యాబుద్ధులు చెప్పించి కంటికి రెప్పలా కాపాడిన తల్లిదండ్రుల్ని కాంతారావు భార్యా, తల్లిదండ్రులు కలిసి ఇంత నిర్లక్ష్యం చేస్తారా! వాళ్ళు మనుషులేనా? వారికి హృదయాలున్నాయా ఉంటే కాంతారావుకు బాగాలేదనే విషయం వెంటనే తెలియజేయరా? తెలియజేయడం వాళ్ళ కనీస బాధ్యతకాదా? అని ఆలోచించే కొద్దీ రాజారాంకు కాంతారావు భార్య మీద ఆమె తల్లిదండ్రుల మీద అసహ్యం కోపం పెల్లుబికాయి.

హాస్పిటల్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి వెంటనే కాంతారావును అన్ని సదుపాయాలున్న స్పెషల్ రూంకు తరలించారు. అతని భార్య అత్తమామలు మొహాలు చిన్న బుచ్చుకొని యింటికి వెళ్ళారు.

జానకికి కొడుకును చూడగానే ఎలాగైనా రక్షించుకోవాలనే పట్టుదల కలిగింది. ఆమెలో మార్పు కలిగి కొత్త శక్తి ఆమెలో ఊపిరి పోసుకుంది. కొడుకును క్షణంకూడా విడిచిపెట్టకుండా నిద్రాహారాలు విడిచిపెట్టి సేవలు చేయసాగారు జానకి రాజారాం. కవిత, రవి మాత్రం వీళ్ళ అవసరాలను గమనిస్తూ వీళ్ళ సేవలో ఇరవై నాలుగు గంటలు గడుపుతున్నారు.

జానకికి తన శక్తిమీద నమ్మకం పోయి, దేవుడి మీద భారంవేసి కొడుకుకోసం తపిస్తూ - తల్లడిల్లి పోతుంది. కోడలు మాత్రం పగటి పూట వచ్చి పోతూ వుంది. ఆరోజు రాత్రి తొమ్మిది గంటల తర్వాత కాంతారావు పరిస్థితి ఆందోళనగా తయారైంది. సడన్‌గా ఎందుకలా అయిందో డాక్టర్లు పరీక్షలు చేసి కూడా చెప్పలేక పోయారు. ఇంజక్షన్లు మందులిచ్చి:

"ఆరుగంటలు దాటితే గండం గడిచినట్టే అప్పటి వరకు ఏం చెప్పలేము" అని చెప్పాడు ఆ ఆస్పత్రికి పెద్ద డాక్టర్ గదిలోంచి నిష్క్రమిస్తూ.

రాజారాం జానకి గుండెల్లో బండపడ్డట్టయింది. పై ప్రాణాలు పైనే పోయినట్టు ఫీలయ్యారు. జానకి ఈ వార్త భరించలేక పిచ్చిపట్టినట్టు ప్రవర్తించసాగింది. గబగబా పరుగెత్తి కారెక్కి ఇంటికెళ్ళి తనకోసం ప్రత్యేకంగా కట్టించుకున్న పూజామందిరంలోకి దూరి తలుపులు బిగించుకుంది.

రాజారాం పరిస్థితి అయోమయంగా అన్యాయంగా తయారైంది. ఈ జీవన సమరంలో జీవితాంతం తోడుగా నీడగా ఉంటుందనుకొన్న అర్ధాంగి పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించింది. పోతే తమ కలల పంట ఒక్కగానొక్క కొడుకు జీవన యాత్రలో ఎవరికి తల కొరివి పెట్టి ఈ జన్మకు వీడ్కోలు యిస్తాడని ఆలోస్తే వాడి పరిస్థితే...

విధి ఎంత విచిత్రమైంది.
ఏమిటీ అన్యాయం? ఎందుకీ శిక్ష?

డబ్బులేనినాడు ఉన్ననాడు కొన్ని ఆశలతో ఆశయాలతో జీవించారు. విచిత్రపరిస్థితుల్లోను వాళ్ళు సృష్టించుకున్న పరిధుల్నిగాని నియమనిష్ఠల్నిగాని అతిక్రమించలేదు. డబ్బుందిగదాని కూతురికి పెద్ద పెద్ద సంబంధాలకోసం ఆరాటపడలేదు. చదువు సంస్కారమున్న ఒక పేద యువకుడ్నే అల్లుడుగా చేసుకున్నారు. ఇకపోతే కోడలు తెచ్చే పెద్ద వరకట్నాలకు ఆశపడలేదు. జానకికి వరసకు అన్నయిన ఒక చిన్న ఉద్యోగి కూతుర్ని జాలిపడి ఏదో సహాయం చేసినట్టవుతుందని పైసా కట్నం లేకుండా పెళ్ళి ఖర్చుల్ని కూడా భరించి కొడుక్కి పెళ్ళి చేశారు. ఇక దానాలు ధర్మాలు లెక్కేలేదు. న్యాయానికి కాలమెక్కడ; అనే ఆలోచనతో ఆవేదనతో సతమతమై పోతున్నాడు రాజారాం.

"మామయ్యా మీరు అధైర్య పడకండి. మీద దేవుడున్నాడు"అంటూ రాజారాం రెండు చేతుల్ని పట్టుకొని ఓదార్చాడు రవి.

"బాబు మనకు కష్టాలొచ్చాయి. మనకు శని పట్టుకుంది" అంటూ భోరుమని ఆయన్ని పట్టుకొని పిల్లవాడికి మల్లే ఏడ్చాడు రాజారాం. మాకు అల్లుడు విశ్రాంతిగాని, కంటిమీద కునుకుగాని లేదు. కాంతారావుని అనుక్షణం పరికిస్తూ పరిశీలిస్తూ అలానే కూచుండిపోయారు.

తల్లిదండ్రులు బిడ్డల మీద ఎన్నెన్నో ఆశలు పెట్టుకొని వాళ్ళబాగుకోసం భవిష్యత్తుకోసం అహోరాత్రాలు శ్రమిస్తారు. సర్వం త్యజిస్తారు. కాని చివరకు ఫలితం....

జానకీ రాజారాం తమ బిడ్డలైన కవితను, కాంతారావుని ఎంతో ప్రేమతో అల్లారు ముద్దుగా పెంచారు. వాళ్ళ భవిష్యత్తుకోసం భద్రత కోసం కావల్సినంత ఆస్తిని ఆధారాన్ని సమకూర్చి పెట్టారు.

కొడుకు కూతురు అన్యోన్యంగా అరమరికలు లేకుండా కలిసి బ్రతుకుతారని ఆశించారు. కానీ పెళ్ళి కాగానే కాంతార్రావు మారిపోయాడు. భార్య, అత్తమామలకు లోబడిపోయాడు. తనూ కవిత ఒక తల్లిబిడ్డలమని, రక్తాన్ని పంచుకుని పుట్టామని మరిచిపోయాడు. ఆమెమీద, అసూయ, ద్వేషం పెంచుకున్నాడు. ప్రేమను తెంచుకున్నాడు. తన ఆస్తిని, చెల్లెలు బావ దోచుకు తింటున్నారని బాధపడ్డారు. బయటపడ్డాడు. యావదాస్తి తమ తల్లిదండ్రుల కష్టార్జితమని తనకి కవితకి జన్మనిచ్చింది ఒకే తల్లిదండ్రులని, ఇద్దరికి వారి హృదయాల్లో ఒకే రకమైన స్థానాలున్నాయనే విషయాన్ని మరిచిపోయాడు. తను మగాడు కాబట్టి, ఆస్తంతా తనకే చెందాలనే స్వార్థం అతనిలో చోటు చేసుకుంది. ఈ ఆలోచనల్నికి పునాదులు, ఊపిరి కాంతారావు భార్య అత్తమామలు.

తల్లిదండ్రుల్ని ఎదిరించే శక్తిలేక చెల్లెల్ని బావను ఇంట్లోంచి పంపివేయమని చెప్పే ధయిర్యంలేక ఈర్ష్యా ద్వేషాలు పట్టలేక చేసేదిలేక భార్యను ఇంట్లోంచి తీసుకుని వెళ్ళిపోయాడు కాంతారావు.

"మీరిద్దరూ మాకు రెండు కళ్ళు. ఎప్పుడూ నవ్వుతూ సంతోషంగా ఉండాలి. ఎప్పుడూ మాకళ్ళ ముందే ఉండాలి. అన్నాచెల్లెలు అంటే మిమ్మల్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి. అందరూ మిమ్మల్ని కొనియాడాలి" అంటూ కాంతారావుకు కవితకు పదేపదే చెప్పి మురిసిపోయేది. వాళ్ళను చూసి ముచ్చటపడేది జానకి.



కానీ కాంతారావు ఆమె ఆశాసౌధాన్ని కూల్చివేశాడు. ఆమె తియ్యటి నమ్మకాల్ని వమ్ము చేశాడు. జానకి కొడుకు మీదున్న ప్రేమానురాగాల్ని తెంచుకో లేకపోయింది. కొడుక్కి దూరమై బ్రతకలేక పోయింది. అతని బెంగతోనే మంచమెక్కింది. తన కొడుకుని మళ్ళీ తన దగ్గరకు చేర్చమని దేవుడ్ని మొక్కింది.

ఉషోదయం, ఆరు గంటల సమయం. కాంతారావు మంచంమీద మెల్లగా కళ్ళు తెరిచాడు. కొద్దిగా కదిలాడు. పక్కనే రాజారాం, రవి ఉన్నారు. సంతోషంతో ఉవ్వెత్తున లేచారు. వెంటనే ఈ విషయం ఫోనుచేసి ఇంటికి చెప్పారు.

అందరూ ఆసుపత్రికి చేరుకున్నారు. కాంతారావుని చుట్టుముట్టారు. జానకి మాత్రం రాలేదు. ఆమె మానసికంగా ఈ లోకంలో లేదు.

మర్నాడు ఉదయం పది గంటలకు "అమ్మా అమ్మా" అంటూ కాంతారావు మూలిగాడు పలవరించా డు.

కొడుకు తనకోసం కలవరిస్తున్నాడని జానక్కి తెలిసింది. ఉన్నఫళంగా ఆసుపత్రికి ఉరికింది.

కొడుకు పక్కన కూచుంది. నుదిటిమీద చల్లనిచేయి వేసింది.

"బాబూ కాంతం చూడు నాన్నా కాంతం" అంటూ జానకి పిలిచింది. పరితపించింది.

మెల్లిగా కళ్ళు తెరిచాడు. కళ్ళారా తల్లిని చూశాడు కాంతారావు.

"అమ్మా వచ్చావా? ఈ దుర్మార్గుడ్ని చూడ్డానికి వచ్చావా? నన్ను క్షమించమ్మా! ఇంకెప్పుడూ మీ మనసు నొప్పించను. నిన్ను చూడకుండా బ్రతకలేనమ్మా, నీ బెంగతోనే మంచం పట్టానమ్మా" అంటూ ప్రాథేయపడ్డాడు. పసిబిడ్డలా వలవల యేడ్చాడు. తల్లిని చుట్టేసుకున్నాడు కాంతారావు.

అందరి నేత్రాలు ఆనంద భాష్పాలతో నిండిపోయాయి.

"అత్తయ్యా, మామయ్యా నన్ను క్షమించండి" అంటూ కాళ్ళమీద వాలిపోయింది కాంతారావు భార్య రజని.

"మిమ్మల్ని వ్యతిరేకించి నేను వెళ్ళలేదమ్మా? నా భార్య అత్త మామలకు గట్టిగా గుణపాఠం చెప్పాలని వెళ్ళాను. నా కోరిక తీరింది. వాళ్ళకు బాగా బుద్ధొచ్చింది. మనల్ని ఎవరూ విడదీయలేరు. మన కుటుంబ వ్యవహారాల్లో ఛస్తే పరాయివాళ్ళ జోక్యం చేసుకోరు. నామాట నమ్మి నన్ను ఇంటికి తీసుకుపోమ్మా" తల్లి చెవిలో చిన్నగా మొరపెట్టుకున్నాడు. కళ్ళల్లోకి దీనంగా చూశాడు.

హృదయంతో అర్థించాడు. జానకి తన చెవుల్ని తనే నమ్మలేకపోయింది. కొడుకుమీది ప్రేమాభిమానాలు ద్విగుణీకృతం అయ్యాయి. జానకి కళ్ళకు కొడుకు కాంతారావు రకరకాలు కన్పించసాగాడు.

పొత్తిళ్ళలో కెవ్వుమని అరుస్తున్నట్టు గోరుముద్దలు అల్లరిచిల్లరిగా తింటున్నట్టు స్కూలుకెళ్ళమంటే గొడవ చేస్తున్నట్టు, తల దువ్వుకోమంటే మారాం చేస్తున్నట్టు బాధతో ఒడిలో తల పెట్టి పడుకున్నట్టు.

జానకి మాతృహృదయం మంచులా కరిగిపోయింది. పుత్ర వాత్సల్యం కట్టలు తెంచుకుంది. రక్తసంబంధాలు గట్టిగా బిగుసుకున్నాయి. "బాబూ నా బాబూ" అంటూ కొడుకు హృదయంమీద వాలిపోయింది. గట్టిగా హత్తుకుంది. హృదయంలో దాచుకుంది.

*



## పిడుగు

అల్లరిచేసిన పక్కపిల్లాడితోబాటు తననీ కొట్టడంతో మాష్టారిపై కోపం వచ్చింది సిద్దూకి.

"నన్నెందు కొట్టారూ?" అడిగాడు మాష్టార్ని.

"నోర్ముయ్. నువ్వల్లరి చేసినప్పుడు మళ్ళీ రావాల్నా. అద్సరే 'వృష్ప కష్పరంబు అష్ప్ప చెప్ప" అరిచాడు మాష్టారు.

"ట్వెంకిల్ ట్వెంకిల్" చెప్తున్నాడు సిద్దూ.

"వెధవ. నేనడిగింది చెప్పవే?"

"మీరడిగినప్పుడు మళ్ళా ఏం చెప్తా? రెండూ కలిపే అప్పజెప్తా!" జవాబిచ్చాడు.

ఆరెల్. లావణ్య
(సికిందరాబాద్)

త్వరలో
శ్రీరంగం
అద్భుత సృష్టి
పాపా పాపా
చావెప్పుడమ్మా